**D**

**CCE PR**

**Revised & Un-Revised**


ಕರ್ನಾಟಕ ಪ್ರೌಢ ಶಿಕ್ಷಣ ಪರೀಕ್ಷಾ ಮಂಡಳಿ, ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560 003

**KARNATAKA SECONDARY EDUCATION EXAMINATION BOARD, MALLESWARAM, BANGALORE – 560 003**

ಎಸ್.ಎಸ್.ಎಲ್.ಸಿ. ಪರೀಕ್ಷೆ, ಜೂನ್, 2018

**S.S.L.C. EXAMINATION, JUNE, 2018**


# ಮಾದರಿ ಉತ್ತರಗಳು

# MODEL ANSWERS

ದಿನಾಂಕ : 22. 06. 2018 ] ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : **04-L**

Date : 22. 06. 2018 ] **CODE NO. : 04-L**

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

## Subject : First Language — TELUGU

**(ಹೊಸ ಪಠ್ಯಕ್ರಮ / New Syllabus)**

**(ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / Private Repeater)**

**[ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 125**

**[ Max. Marks : 125**

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
|---|---|---|
| | భాగ - ఎ<br>(గద్య, పద్యములు) | |
| | **ఒక వాక్యములో జవాబులు రాయండి :** | 16 × 1 = 16 |
| 1. | ఎలాంటి భూషణం నిజమైన భూషణం ? | |
| | ***జవాబు :*** | |
| | శీలమే నిజమైన భూషణం. | |
| 2. | వాణిజ్యవేత్త ఎలాంటి వాడు ? | |
| | ***జవాబు :*** | |
| | వాణిజ్యవేత్త ఆదాయం పెంచేవారుగాను, సొంత ఉద్యోగం చేసుకొనే వారుగాను ఉంటారు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
|---|---|---|
| 3. | రైతును మేలుకొలిపే ఆలారం గడియారం ఏమిటి ? | |
| | *జవాబు :* | |
| | రైతును మేలుకొలిపే ఆలారం గడియారం కోడికూత. | |
| 4. | ఎవరి మీద సమాజం ఆశలు నిలుపుకొన్నది ? | |
| | *జవాబు :* | |
| | యువత మీద సమాజం ఆశలు నిలుపుకొన్నది | |
| 5. | సామెతను కన్నడంలో ఏమని పిలుస్తారు ? | |
| | *జవాబు :* | |
| | సామెతను కన్నడంలో 'గాదె', 'నాణ్ణుడి' అని అంటారు. | |
| 6. | కుంభ కర్ణుడు దేనిపై వచ్చాడు ? | |
| | *జవాబు :* | |
| | కుంభ కర్ణుడు ఒంటెపై వచ్చాడు. | |
| 7. | చులకనైన వస్తువులు ఏవి ? | |
| | *జవాబు :* | |
| | తామర తూడులోని దారం, గడ్డిపోచ, దూది, భూమిపై ఎగిరే ధూళి తేలికైన వస్తువులు. | |
| 8. | మధుమాసం ఎక్కడ అవతరిస్తుంది ? | |
| | *జవాబు :* | |
| | ఇరులే కోకిలములై ఎక్కడ కూయునో అక్కడ మధుమాసవమతరిస్తుంది. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
|---|---|---|
| 9. | ఈర్ష్య ఎలా పుడుతుందని కర్ణుడు అన్నాడు ? | |
| | ***జవాబు :*** | |
| | ప్రేమను బలవంతంగా చంపివేస్తే ఈర్ష్యగా మారుతుందని కర్ణుడన్నాడు. | |
| 10. | కణ్వుడు ఏ పాశాన్ని తెంచుకోలేక పోయాడు ? | |
| | ***జవాబు :*** | |
| | కణ్వుడు ప్రేమబంధాన్ని తెంచుకోలేక పోయాడు. | |
| 11. | 'వాణి నా రాణి' అని సగర్వంగా చెప్పుకున్న కవి ఎవరు ? | |
| | ***జవాబు :*** | |
| | 'వాణి నా రాణి' అని పిల్లల మర్రి పినవీరభద్రుడు సగర్వంగా ఒప్పుకున్నాడు. | |
| 12. | అమితాహారము దేనికి హేతువు ? | |
| | ***జవాబు :*** | |
| | అమితాహారము అనారోగ్యమునకు హేతువు. | |
| 13. | కల్పనా చావ్లా ఏ సంస్థలో అంతరిక్షయాత్రకు శిక్షణ పొందింది ? | |
| | ***జవాబు :*** | |
| | కల్పనా చావ్లా 'నాసా' సంస్థలో అంతరిక్షయాత్రకు శిక్షణ పొందింది. | |
| 14. | తండ్రి కోసం తన ఆయువును ధారపోసినదెవరు ? | |
| | ***జవాబు :*** | |
| | తండ్రి కోసం తన ఆయువును ధారపోసినవాడు శ్రవణకుమారుడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
|---|---|---|
| 15. | దుర్యోధనునకు ఎవరిపై ఈర్ష్య ఉండేది ? | |
| | *జవాబు :* | |
| | దుర్యోధనునకు భీమునిపై ఈర్ష్య ఉండేది. | |
| 16. | నేలపై కూలిన రావణుని వద్దకు వచ్చిన స్త్రీ ఎలా ఉంది ? | |
| | *జవాబు :* | |
| | నేలపై కూలిన రావణుని వద్దకు వచ్చిన స్త్రీ నీల వస్త్రాన్ని ధరించింది. | |
| | ***మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి :*** | $16 \times 2 = 32$ |
| 17. | విశ్రాంతి వలన కలిగే ప్రయోజనాలను తెల్పండి ? | |
| | *జవాబు :* | |
| | శరీరమునకు, మనస్సునకు విశ్రాంతి చాలా అవసరం. శ్రమకు తగిన విశ్రాంతి లేనిచో శరీరముగాని, మనస్సుగాని చురుకుగా పని చేయవు. నిద్ర, వినోదము విశ్రాంతిలో చేరును. మితముగా నిద్రించువాడు గాఢముగా నిద్రించును. గాఢ నిద్రయే శ్రమను పోగొట్టి సుఖమును కలిగించును. | |
| 18. | 'ఆదాయ సేకరణ' అనగా ఏమిటి ? | |
| | *జవాబు :* | |
| | వ్యక్తులు తన పరిధిలో ఆదాయాన్ని ఉత్పత్తి చేసుకొంటారు. ఇందుకోసం కొంత సమయాన్ని వెచ్చించడమో లేదా తాత్కాలిక ప్రాతిపదికపై పని చేయడమో జరుగుతుంది. | |
| 19. | ఏయే చికిత్సలో రైతు నేర్పరి ? | |
| | *జవాబు :* | |
| | పశువుల వ్యాధులకు చికిత్స, పాము కాటుకు, తేలు కుట్టుకు చేయవలసిన చికిత్సలలో రైతు మంచి నేర్పరి. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
|---|---|---|
| 20. | ఏది సత్యదూరం కాదు ? | |
| | *జవాబు :* | |
| | ఒక ఉదాత్త కళపై అభిరుచి కలగడమనేది జన్మ సహజాతము. అది పూర్వ జన్మ సంస్కారం వల్ల వస్తుందని సనాతులు విశ్వసిస్తే, తల్లిదండ్రుల్లో రక్త నిష్టమైన గుణాల కారణంగా సాధ్యమవుతుందని ఆధునికులంటారు. పరిసర ప్రభావాలవల్ల అభిరుచి కలగడం, ఆ అభిరుచి అభివృద్ధి చెందడం సాధ్యమవుతుందనడం సత్యదూరం కాదు. | |
| 21. | అరిస్టాటిల్ దేనికి ప్రఖ్యాతి చెందాడు ? | |
| | *జవాబు :* | |
| | ప్రపంచంలో ఎంతోమంది సామెతల్ని సేకరించి, సంకలనాలను ప్రచురించారు. గ్రీకు సామెతల్ని సేకరించిన అరిస్టాటిల్ ప్రపంచంలోనే మొట్ట మొదట శాస్త్రీయ సంకలనకారుడని ప్రఖ్యాతి చెందాడు. | |
| 22. | వృద్ధ మాతాపితలున్న ఇల్లు ఎలా ఉంటుంది ? | |
| | *జవాబు :* | |
| | వృద్ధ మాతాపితలున్న యిల్లు నిండు కుండలా, పాల వెల్లిలా వారి బోసినవ్వుల ఆశీస్సులతో మూడు పూవులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. | |
| 23. | ఏమి సిద్ధమని త్రిజట భావించింది ? | |
| | *జవాబు :* | |
| | రావణుని మరణం, రఘురాముని విజయం ఏ విధంగా చూసినా తథ్యమని త్రిజట భావించింది. | |
| 24. | మట్టి దివ్వె ఎందుకు నిలవదు ? | |
| | *జవాబు :* | |
| | చీకట్లు అనే స్త్రీతో ఓ వెర్రిదానా! వెచ్చదనం లేని దీపాలను పెట్టాలనుకుంటావేం ? వర్ష ధారల్లాగా వచ్చే చీకట్లలో మట్టి దీపం నిలవడం వట్టిది. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
|---|---|---|
| 25. | కర్ణుని మాటలువిని కుంతీదేవి ఏమని పలికింది ? <br><br> *జవాబు :* <br><br> కర్ణుని మాటలు విన్న కుంతీదేవికి నోటి మాట రాలేదు. కొంత సేపటికి నాయనా కుమారులు ఒకరినొకరు పొడుచుకొనుచుండగా కన్నతల్లి ఎలా భరించగలదు ? ఇంతమంది తల్లుల గుండెల్లో యుద్ధం పేరుతో ఎన్నటికి ఆరని మంటను ఎందుకు రగిలించు చున్నారని కుంతీదేవి పలికింది. | |
| 26. | అమెరికాలో కల్పన విద్యాభ్యాసాన్ని గురించి రాయండి ? <br><br> *జవాబు :* <br><br> 1982 లో ఇంజనీరింగ్ విద్యాభ్యాసం పూర్తయిన పిమ్మట ఉన్నత విద్యార్జనకె కల్పన అమెరికాకు వెళ్ళారు. 1984 అర్లింగ్‌టన్‌లోని టెక్సాస్ విశ్వవిద్యాలయం నుండి ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో ఎం.ఎస్. డిగ్రీని, 1986 లో రెండవ ఎం.ఎస్. డిగ్రీని, 1988 లో బౌల్డర్‌లోని కొలొరాడో విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి. డిగ్రీని పొందారు. | |
| 27. | కంబారగారు ఏయే ఊళ్ళలో ఉపన్యాసక వృత్తిని చేశారు ? <br><br> *జవాబు :* <br><br> కంబారగారు ఎం.ఏ. విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత బెళగావిలోని లింగరాజు కళాశాలలో. ఉడుపి, సాగరలలో ఉపన్యాసక వృత్తిని చేపట్టాడు. | |
| 28. | కత్తిని వీరమనాయునికి ఇస్తూ రాయలు ఏమన్నాడు ? <br><br> *జవాబు :* <br><br> రాయలు వీరమ నాయునికి కత్తినిస్తూ మదాంధుడగు ఆ రాజద్రోహిని సజీవంగా బంధించిగాని, అతని శిరమునుగాని తెమ్ము. ఇవే మా ఆశీస్సులు. విజయము కల్గుగాక అని అన్నాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మూల్యాంకనం | అంకములు |
|---|---|---|
| 29. | రైతు క్షేత్రలక్ష్మిని సేవించే తీరు తెల్పండి ?<br><br>*జవాబు :*<br><br>రైతు పొద్దు పొడవక ముందే నిద్రలేచి, నేలతల్లిని సేవించు వేళ ప్రతిపువ్వులోను రైతు అనురాగం పొంగి పొర్లుతుంది. ప్రతి పండు రైతు శక్తితో నిండుతుంది. | |
| 30. | ఈ లోకంలో పనికి రానివి ఏవి ?<br><br>*జవాబు :*<br><br>ఈలోకంలో పనికిరానివి తనకు పనికిరానిధనం, ముసలితనంలో పోషించని కొడుకు, సకాలంలో కురవని వర్షం, కష్ట సమయంలో ఆదుకోని బంధువు, నిరుపయోగం. అవసరానికి చేతికి చిక్కిన తృణమో, పణమో అదే గొప్పది. | |
| 31. | ఎలాంటి ప్రాంతాల్లో మేయకూడదని ఆవు దూడకు చెప్పింది ?<br><br>*జవాబు :*<br><br>నూతుల దరులలోను, లోతైనచోట్ల ఎంత లేత గడ్డి ఉన్నా, ఆశతో దాన్ని మేయడానికి వెళ్ళవద్దు. అపాయకరమైన జీవులున్న నీటిని తాగటానికి వెళ్ళవద్దు. అని ఆవు దూడకు చెప్పింది. | |
| 32. | ద్వైత వనంలోనికి వెళ్ళేందుకు అనుమతిని ఎలా పొందాలని కర్ణుడు చెప్తాడు ?<br><br>*జవాబు :*<br><br>కర్ణుడు, దుర్యోధనునితో ఓ రాజా! నాకొక ఉపాయం తోస్తున్నది. ఇప్పుడు ఆద్వైత వనములో మన ఆల మందలున్నవికదా! వాటిని చూడాలనే నెపంతో వెళ్ళవచ్చును. మీ తండ్రి కూడా దీనికైతే వెళ్ళమంటాడు. ఇలా చేస్తే మన కోరిక కూడా నెరవేరుతుందన్నాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
|---|---|---|
| | సందర్భములను వివరించండి : | 6 × 3 = 18 |
| | కవి పరిచయం | 1 మార్కు |
| | సందర్భము | 1 మార్కు |
| | వివరణ | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 33. | యతిథి సంపూజనము సలుపు మది సంతృప్తిపడన్<br>*జవాబు :*<br>*పరిచయం :* సాహితీ శిల్పి రూపనగుడి నారాయణరావు రాసిన పురావైభవం పాఠంలోనిది.<br>*సందర్భం :* పంపా సరోవరం గూర్చి పాఠకులకు కవి తెలుపుతన్న సందర్భంలోనిది.<br>*భావం :* పంపా సరోవరం తన అందమైన అలలనెడు చేతులతో శుభ్రపదములైన తుంపరలను బాగా చిలికించి అతిథులు సంతృప్తి పడేలా ఆతిథ్యమిస్తుందని తెలుపుటయే దీని భావము. | |
| 34. | ఇంకేటి బ్రతుకు పో నాకు<br>*జవాబు :*<br>*పరిచయం :* పై వాక్యం అనంతా మాత్యుడు రాసిన వాత్సల్యం పాఠంలోనిది.<br>*సందర్భం :* ఆవుతో దూడపలుకుతున్న సందర్భంలోనిది.<br>*భావం :* అమ్మా! నీ వెక్కడికి పోతావు ? నన్నువదలి పులి నోట పడటానికి వెళ్తున్నావా అని వాపోవుటయే దీని భావం. | |
| 35. | ఆమె భావోద్వేగం వర్ణనాతీతం.<br>*జవాబు :*<br>*పరిచయం :* కల్పనా చావ్లా పాఠంలోనిది.<br>*సందర్భం :* జె.ఆర్.డి. టాటా పయనించిన విమానమును కల్పన తొలిసారిగా చూచిన సందర్భంలోనిది.<br>*భావం :* ప్రథమ భారతీయ విమాన చోదకుడు జె.ఆర్.డి. టాటా కల్పనకు స్ఫూర్తిదాయకం. ఆయన పయనించిన విమానమును చూసినపుడు ఆమె భావోద్వేగమునకు గురైందని తెలుపుటమే దీని భావం. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
|---|---|---|
| 36. | ఈ రెండు సంకలనాలు ఆయనలోని దేశీయతకు ఉత్కృష్ట ఉదాహరణలు. | |
| | *జవాబు :* | |
| | *పరిచయం :* డా॥ చంద్రశేఖర కంబార పాఠంలోనిది. | |
| | *సందర్భం :* డా॥ చంద్రశేఖర కంబారగారి కవితా సంకలనాలను గూర్చి తెలుపుతున్న సందర్భంలోనిది. | |
| | *భావం :* ముగుళు, హేళలీనకేళ కవితా సంకలనాలు ఈ రెండూ ఆయనలోని దేశీయతకు ఉత్కృష్ట ఉదాహరణలు. | |
| 37. | మాయయ్య సుడీయని యప్పగించు | |
| | *జవాబు :* | |
| | *పరిచయం :* పిల్లల మర్రి పిన వీరభద్రుడు రాసిన మమకారం పాఠంలోనిది. | |
| | *సందర్భం :* శకుంతల అత్తవారింటికి వెళ్తున్న సందర్భంలోనిది. | |
| | *భావం :* శకుంతల అత్తవారింటికి బయలు దేరి కొంత దూరం వెళ్తుంది. మళ్ళీ ఆగి వెనక్కి పరిగెత్తు కొని వచ్చి తండ్రి కడుపులో తలపెట్టుకొని కౌగలించుకుంటుంది. మునులవెపు చూచి మా అయ్యను జాగ్రత్తగా చూసుకుంటూ ఉండండని అప్పగించుటయే దీని భావం. | |
| 38. | తెలుగు సీమలోని రెతు జీవితం విశిష్టమెనది. | |
| | *జవాబు :* | |
| | *పరిచయం :* శ్రీదేవులపల్లి రామానుజరావు రాసిన మన తెలుగు రెతు పాఠంలోనిది. | |
| | *సందర్భం :* రెతు జీవితాన్ని గూర్చి రచయిత పాఠకులకు తెలుపుతున్న సందర్భంలోనిది. | |
| | *భావం :* రెతు లేచినప్పటి నుండి పడుకొనేదాకా రెతునకుగల కార్యక్రమము నిర్ణీతమెవుండును. సంవత్సరము పొడవు నా పనిచేయడాన్ని తెల్పుటయే దీనిభావము. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
|---|---|---|
| | **కవి కాలము, బిరుదము మరియు రచనలు రాయడం :** | 2 × 3 = 6 |
| | కవి, కాలం | 1 మార్కు |
| | బిరుదం | 1 మార్కు |
| | రచనలు | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 39. | డా॥ అంతటి నరసింహం | |
| | ***జవాబు :*** | |
| | కవి *:* డా॥ అంతట నరసింహం | |
| | కాలము *:* ప్రస్తుత కాలం వాడు | |
| | రచనలు *:* స్వగతం, రామరాయలు, పరిష్కారం మొ॥ | |
| 40. | ఎఱ్ఱా ప్రెగ్గడ | |
| | ***జవాబు :*** | |
| | కవి *:* ఎఱ్ఱా ప్రెగ్గడ | |
| | జననం *:* 14 వ శతాబ్దికి చెందినవాడు | |
| | బిరుదు *:* శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు | |
| | రచనలు *:* నృసింహ పురాణం, హరివంశం, భారతారణ్య పర్వశేషం | |
| | **కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి :** | 1 × 4 = 4 |
| | ప్రతి పాదమునకు | 1 మార్కు |
| | నాలుగు పాదములకు | 4 మార్కులు |
| 41. | చదువదియెంత గల్గిన ................................................ | |
| | ........................................................................... | |
| | ........................................................................... | |
| | ............................................................ భాస్కరా! | |
| | *లేదా* | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
|---|---|---|
| | భూషలుగావు ..........................................................<br>..........................................................................<br>..........................................................................<br>.............................................. నశియించునన్నియున్.<br>*జవాబు :*<br>చదువదియెంత గల్గిన రసజ్ఞత యించుక చాల కున్న నా<br>చదువు నిరర్థకంబు గుణసంయుతు లెవ్వరు మెచ్చరెచ్చటం<br>బదునుగ మంచికూర నలపాకము చేసిననైననందు నిం<br>పొదవెడునుప్పు లేక రుచి పుట్టఁగ నేర్చునటయ్య భాస్కరా!<br>లేదా<br>భూషలుగావు మర్త్యులకు భూరిమయాంగద తారహారముల్<br>భూషిత కేశపాశమృదు పుష్ప సుగంధ జలాభిషేకముల్<br>భూషలుగావు పూరుషుని భూషితు చేయుఁబవిత్రవాణి, వా<br>గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించునన్నియున్. | |
| 42. | పద్య సారాంశమును రాయడం :<br>ఓహో, కృషీవల! ఓ కష్టజీవి<br>జీవాలు సంసృష్టిజెందు నీకృషిని,<br>లోకాలు జీవించు నీ కష్టమందు<br>అన్నదాతవు నీవు అన్నమే నీవు!<br>లేదా<br>ఎద్దుల దోలెడు నెడ నీశ్వరుండు<br>విత్తనమ్ములు చల్లువేళ పద్మజుడు<br>పంటఁబ్రోవును చేయుపట్ల శ్రీశుండు<br>మూర్తిత్రయా రూపమును గొంటివీవు! | 1 × 4 = 4 |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
|---|---|---|
| | జవాబు : | |
| | ఓ కర్షకా! నీకృషితో ప్రాణులు జీవంపోసుకొంటాయి. లోకాలు జీవించడానికి నీ కృషియే కారణం. నీవు కేవలం అన్నదాతవే కాదు. సాక్షాత్తు అన్నమే నీవు. | |
| | లేదా | |
| | ఎద్దులు తోలెడివేళ నీవు ఈశ్వర స్వరూపుడివి. విత్తనాలు చల్లునపుడు బ్రహ్మవు పంటకుప్పలు వేయువేళ మహావిష్ణువు అయిన నీవు ఒక్కడివే అత్రిమూర్తుల రూపాలను పొందావు. | |
| | **ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయడం :** | 2 × 4 = 8 |
| | విషయానికి | 3 మార్కులు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 4 మార్కులు |
| 43. | ఇంద్ర సభలోనికి ప్రవేశించిన వజ్రనాభుని దౌష్ట్యాలను వివరించండి ? | |
| | లేదా | |
| | కశ్యపుడు ఇంద్రుని ఆపద నుంచి ఎలాగట్టెక్కించాడు ? | |
| | జవాబు : | |
| | వజ్రనాభుడు ఒక నాడు తనసైన్యంతో పాటు నామందిర ద్వారం వద్దకు వచ్చాడు. నీతోపనివుంది మాట్లాడాలని లోనికి చెప్పిపంపాడు. నేను అందుకు తగిన వాళ్ళను నియమించాను. అప్పుడు మెరికల్లాంటి గట్టి రాక్షసులు ఎంతోమంది కండకావరంతో లోనికి గబగబా జొరబడ్డారు. ద్వార పాలురను ఎడాపెడా తన్నారు. అతడు వచ్చి గర్వంతో నా ఆసనంలో దర్జాగా కూర్చున్నాడు. అతనితో పాటు | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
|---|---|---|
| | బలవంతంగా అతని అనుచరులందరూ సభలోని మునులు మొదలైన వారిని రెట్ట పట్టుకొని అవతలకు ఈడ్చివేశారు. తమకు తామే వాళ్ళకు కావలసిన ఆసనాలు, ఆక్రమించుకున్నారు. ఇదంతా చూస్తుతాపసులు, దేవతలు ఆశ్చర్యంతో బిక్కు బిక్కుమంటూ అక్కడక్కడా ఒదిగిపోయారని వజ్రనాభుని దౌష్ట్యలను ఇంద్రుడు తెలియజేశారు.<br>*లేదా*<br>ఇంద్రుడు వజ్రనాభునితో ఓ దానవేంద్ర! నీవు అన్నట్లు మన ఇరుతెగల వారము కశ్యపుని సంతానమైనందున మన వివాదం పరిష్కరించడానికి అతడే తగినవాడు. కాబట్టి మనం ఆ మహనీయుని దగ్గరకు వెళ్ళదాము. ఆయన నీకు స్వర్గాధిపత్యాన్ని ఇవ్వమంటే తప్పకుండా ఇస్తాను. నామాటవిని ఇంతవరకు నీవు ఎలా ఓర్పువహించావో, అలాగే చివరిదాకా నడుచుకోలేక మధ్యలో మానుకోవడం నీలాంటి గొప్పవారికి తగునా ? తియ్యని నోటితో చేదు తినడం న్యాయం కాదు. అని అనేకరకాలుగా నచ్చజెప్పి, అతని తొందరను ఆపడానికి గత్యంతరం లేక, అప్పటికి దొరికిన బృహస్పతి మొదలైనవారు సహాయులుగా ఆ మహా దైత్యుని వెంబడి కశ్యపుని దగ్గరకు వెళ్ళాను. అప్పుడు ఆ తపోధనుడు యజ్ఞం చేస్తున్నందున మా వివాదాన్ని ఆ యజ్ఞం పూర్తయ్యాక చూస్తానని, ఆ రాక్షసుణ్ణి తగిన మాటలతో శాంతింపచేసి వజ్రపురానికి పంపడంతో ఇంద్రని ఆపద నుంచి కశ్యపుడు గట్టెక్కించిన వాడయ్యాడు. | |
| 44. | 'అదృష్టవంతుల కాపదలు సంపదలుగనే పరిణమించును గదా' - దీనిని వివరించండి ?<br>*లేదా*<br>'కలహ కారణం' పాఠ్యమాధారంగా భీముని వృత్తాంతాన్ని వివరించండి ?<br>***జవాబు :***<br>గంగలో పడిన భీముడు నాగలోకము చేరినాడు. అక్కడ కొన్ని విష నాగులు భీమున్ని కాటువేసినవి. ఆ కాటు వలన అతని ఉదరములోని విషము విరిగి పోయినది. భీముడు బంధాలను తెంపుకున్నాడు. ఇంతలో ఆర్యకుడను | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
|---|---|---|
| | నాగముఖ్యుడచటికి వచ్చినాడు, అతడు కుంతీ తండ్రిమైన శూరసేనుని తాత. అతడు భీమున్ని ఎక్కువగా ఆదరించి సర్వ విషహరమును, బలకరమును ఐన రసమొకటిచ్చి, త్రావించినాడు. నాగరాజైన వాసుకి భీమునకు రత్నరాసులు బహుమతిగా నొసంగి పంపించినాడు. | |
| | భీముడు సుఖముగా ఇల్లు చేరుకొని జరిగిన కథ అంతయు అన్నకు చెప్పినాడు. యుదిష్ఠిరుడీ సంగతి ఎవరికి తెలపవద్దన్నాడు. భీముడార్యక దత్త రసమహిమచేత నాగాయుత బలుడైనాడు. దుర్యోధనుడు చేసిన మహాపకారము మరుత్సుతునకీ విధముగా మహోపకారమైనది. అదృష్టవంతుల కాపదలను సంపదలుగనే పరిణమించును గదా! | |
| | లేదా | |
| | పాండు కుమారులలో భీముడు కొంటె పిల్లవాడు. బలిష్ఠుడు, మోటుగాడు. వాడు కురు కుమారులను బాల్యక్రీడలలో పలుమారు పరిభవించి ఎరిహసించుచుండెడివాడు. | |
| | జలకేళి వేళలలో భీముడు రెండు చంకల క్రిందను పదేసి మంది నిరక బట్టుకొని, నీట ముంచి అదిమి పట్టి, వారూపిరాడక ఉక్కిరి బిక్కిరి యగుచుండుటను చూచి, వదలి నవ్వెడి వాడు. నియుద్ధ క్రీడలలో దుర్యోధన దుశ్శాసనులను పిడుగుల వంటి తన పిడిగ్రుద్దులతో మిక్కిలిగా నొప్పించెడివాడు. కసిపూని కౌరవులందరూ ఒక్క మొత్తముగా కలిసినను, పట్టు పడక గున్న ఏనుగు వలె వారినందరిని కూలద్రోసి, కుమ్మి కుమ్మి ఘోష పెట్టెడివాడు. | |
| | ఒక మాటు, కౌరవులు కొందరు పండ్ల కొఱకు ఒక చెట్టెక్కియుండగా జూచి, భీముడా చెట్టును బిట్టుగా తన్నినాడు, ఆ తన్నుతో కాయలతో పాటు కౌరవులు జలజలా రాలి పడినారు. ఇవి ఇన్నియు పిల్ల చేష్టలు గాని భీముడు ద్రోహబుద్ధితో చేసిన పనులు కావు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
|---|---|---|
| 45. | **అపరిచిత గద్య ప్రశ్నలకు జవాబులు రాయడం :** (ప్రతి జవాబుకు 1 మార్కు) | 4 × 1 = 4 |

బ్రతుకు తెరువు కోసం గోపాల కృష్ణయ్య కుటుంబం నాయుడు పేట చేరింది. ప్రకాశంగారి పదకొండేళ్ళ ప్రాయంలోనే తండ్రి మరణించాడు. తల్లి సుబ్బమ్మ ఆరుగురు పిల్లలతో కొంత కాలం వినోద రాయుడి పాలెంలో అన్నగారింట వుండి తన పిల్లలను విద్యావంతులుగా పెంచాలని ఒంగోలు చేరింది. పూట కూళ్ళ ఇల్లు పెట్టుకొని, పిల్లలను చదివింప సాగింది. పూటకూటిల్లు పెట్టడం సాటి వారిలో తలవంపులు, ఆత్మగౌరవానికి భంగం. అయినా తన పిల్లల పురోభివృద్ధికై సాహసించి ముందంజ వేసిన సాహస మాతృమూర్తి సుబ్బమ్మ.

*ప్రశ్నలు :*

అ) సుబ్బమ్మ తన పిల్లలను విద్యావంతులుగా చేయుటకు ఎక్కడికి చేరింది ?

ఆ) ప్రకాశంగారు ఏ ప్రాయంలో ఉన్నపుడు తన తండ్రి మరణించాడు ?

ఇ) బ్రతుకు తెరువు కోసం గోపాల కృష్ణయ్య కుటుంబం ఎక్కడికి చేరింది ?

ఈ) సుబ్బమ్మకు ఎంతమంది పిల్లలు కలరు ?

*జవాబు :*

అ) సుబ్బమ్మ తన పిల్లలను విద్యావంతులుగా చేయుటకు ఒంగోలు చేరింది.

ఆ) ప్రకాశంగార్కి పదకొండేళ్ళ ప్రాయంలోనే తండ్రి మరణించాడు.

ఇ) బ్రతుకు తెరువు కోసం గోపాల కృష్ణయ్య కుటుంబం నాయుడు పేట చేరింది.

ఈ) సుబ్బమ్మ ఆరుగురు పిల్లలు కలరు.

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
|---|---|---|
| | **భాగ - బి**<br>**(వ్యాకరణం, అలంకారం, చందస్సు)** | |
| | సరియైన జవాబును ఎన్నుకొని రాయడం : (ప్రతి జవాబుకు 1 మార్కు) | 10 × 1 = 10 |
| 46. | 'సరసి' — ఈ పదానికి అర్థం<br>(ఎ) సముద్రం (బి) కొలను<br>(సి) కాలువ (డి) బావి<br>***జవాబు :*** (బి) కొలను | |
| 47. | 'భాస్కరుడు' — దీనికి పర్యాయ పదములు<br>(ఎ) ఈశ్వరుడు, దివాకరుడు (బి) కర్ణుడు, సూర్యుడు<br>(సి) భీముడు, ఆదిత్యుడు (డి) సూర్యుడు, దివాకరుడు<br>***జవాబు :*** (డి) సూర్యుడు, దివాకరుడు | |
| 48. | 'అంబరం' — దీనికి నానార్థములు<br>(ఎ) ఆకాశం, వస్త్రం (బి) ఆకాశం, భూమి<br>(సి) దూది, పవనం (డి) వస్త్రం, బట్ట<br>***జవాబు :*** (ఎ) ఆకాశం, వస్త్రం | |
| 49. | పర + ఉపకారం = పరోపకారం — ఇది ఈ సంధియగును.<br>(ఎ) సవర్ణదీర్ఘ సంధి (బి) యణాదేశ సంధి<br>(సి) గుణ సంధి (డి) వృద్ధి సంధి<br>***జవాబు :*** (సి) గుణ సంధి | |
| 50. | దివ్యవస్తువు — ఇది ఈ సమాసమగును<br>(ఎ) కర్మధారయ సమాసం (బి) ద్వంద్వ సమాసం<br>(సి) తత్పురుష సమాసం (డి) ద్విగు సమాసం<br>***జవాబు :*** (ఎ) కర్మధారయ సమాసం | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
| --- | --- | --- |
| 51. | డు, ము, వు లు — ఈ విభక్తి ప్రత్యయాలు<br>(ఎ) చతుర్థీ విభక్తి (బి) తృతీయా విభక్తి<br>(సి) ద్వితీయా విభక్తి (డి) ప్రథమా విభక్తి<br>***జవాబు :*** (డి) ప్రథమా విభక్తి | |
| 52. | భాగవతమునందలి భాగములను ఇలాపిలుస్తారు<br>(ఎ) స్కంధములు (బి) పర్వములు<br>(సి) కాండలు (డి) సర్గలు<br>***జవాబు :*** (ఎ) స్కంధములు | |
| 53. | 'ఉత్పలమాల' వృత్తములో — ఈ గణములు వచ్చును<br>(ఎ) న, జ, భ, జ, జ, జ, ర (బి) స, భ, ర, న, మ, య, వ<br>(సి) భ, ర, న, భ, భ, ర, వ (డి) మ, స, జ, స, త, త, గ<br>***జవాబు :*** (సి) భ, ర, న, భ, భ, ర, వ | |
| 54. | బెంగళూరు నందలి మేడలు గగనాన్ని తాకుచున్నట్లున్నవి. ఇది ఈ అలంకారమగును.<br>(ఎ) ఉపమా (బి) అతిశయోక్తి<br>(సి) స్వభావోక్తి (డి) శ్లేష<br>***జవాబు :*** (బి) అతిశయోక్తి | |
| 55. | లేఖకు ప్రాణం<br>(ఎ) తేది (బి) సంబోధన<br>(సి) ముగింపు (డి) విలాసం<br>***జవాబు :*** (డి) విలాసం | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
|---|---|---|
| | కింది వాటికి పద సంబంధాలు : (ప్రతి జవాబుకు 1 మార్కు) | 4 × 1 = 4 |
| 56. | ఇ, టి, తి లు : ఔప విభక్తులు :: ఐ, ఔ లు : ......................... .<br>***జవాబు :*** వృద్ధులు | |
| 57. | నామవాచకం : పేర్లను తెలుపును :: క్రియ : ......................... .<br>***జవాబు :*** పనిని తెలుపును | |
| 58. | శయ్య : సెజ్జ :: చంద్రుడు : ......................... .<br>***జవాబు :*** చందురుడు | |
| 59. | సుగంధం × దుర్గంధం :: ధర్మం × ......................... .<br>***జవాబు :*** అధర్మం | |
| 60. | పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గురించి ఏ పద్య పాదమో తెలుపుము :<br>ఇరులు నిశాసతీ భుజము లెక్కి, శిరమ్మున నిక్కి తారకా<br>***జవాబు :***<br>న \| జ \| భ \| జ \| జ \| జ \| ర<br>I I I \| I U I \| U I I \| I U I \| I U I \| I U I \| U I U<br>ఇరులు \| నిశాస \| తీభుజ \| ములెక్కి \| శిరమ్మ \| ననిక్కి \| తారకా<br>***లక్షణములు :***<br>1) పై పాదమునందు 'న, జ, భ, జ, జ, జ, ర' అను గణములున్నవి.<br>2) ప్రతి పాదమునందు 21 అక్షరములు గలవు.<br>3) 11 వ అక్షరము యతి స్థానము.<br>4) ప్రాస నియమము కలదు.<br>5) పై పాదము చంపకమాలకు చెందినది. | 1 × 3 = 3 |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
| --- | --- | --- |
| 61. | **అలంకారమును వివరించండి :**<br><br>నల్ల కల్వల వోలె ఉల్లసిల్లెడునిరుల్<br><br>కాసారములలోన గ్రాలుగాత<br><br>*జవాబు :*<br><br>1) ఉపమేయం : ఇరులు<br><br>2) ఉపమానం : నల్లకలువలు<br><br>3) ఉపమావాచకం : వోలె<br><br>4) సమాన ధర్మం : కాసారములలోన గ్రాలుగాత<br><br>ఉపమాన ఉపమేయములకు చక్కని పోలికను వర్ణించుటవలన ఇది ఉపమాలంకారమగును. | 1 × 3 = 3 |
| | **భాగ - సి**<br>**(సామెత, లేఖ మరియు వ్యాసం)** | |
| 62. | **సామెతలను వివరించడం :**<br><br>అనువుగాని చోట అధికులమనరాదు.<br><br>లేదా<br><br>కంచు మ్రోగునట్లు కనకంబుమ్రోగునా<br><br>*జవాబు :* | 1 × 3 = 3 |
| | సామెత విశిష్టతకు | 1 మార్కు |
| | ఉదాహరణకు | 1 మార్కు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యాంకనం | అంకములు |
|---|---|---|
| 63. | **ఒకదానికి లేఖ రాయడం :** | 1 × 5 = 5 |
| | మీ వీధిలో వీధి దీపాల సౌకర్యమును కల్పించమని కోరుతూ గ్రామాధికారిగార్కి లేఖ రాయండి. | |
| | *లేదా* | |
| | మీరు చూసిన విహార యాత్ర స్థల విశిష్టతను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి. | |
| | ***జవాబు :*** | |
| | స్థలం, తేది, సంబోధన | 1 మార్కు |
| | విషయానికి | 2 మార్కులు |
| | ముగింపు | 1 మార్కు |
| | చిరునామ | 1 మార్కు |
| | మొత్తం | 5 మార్కులు |
| 64. | **ఒక వ్యాసమును రాయడం :** | 1 × 5 = 5 |
| | * వార్తాపత్రికలు | |
| | * జాతీయ సమైక్యత | |
| | * విద్యార్థులు - సంఘసేవ | |
| | ***జవాబు :*** | |
| | ఉపోద్ఘాతము | 1 మార్కు |
| | విషయానికి | 3 మార్కులు |
| | ముగింపు | 1 మార్కు |
| | మొత్తం | 5 మార్కులు |